క్లుప్తంగా

మహాసభలను జయప్రదం చేయాలి



ఇందల్వాయి: ఖమ్మంలో మార్చి 3,4,5 తేదీల్లో నిర్వహించనున్న జాతీయ ఐక్యత మహాసభలను జయప్రదం చేయాలని ప్రజాపంథా నాయకులు మురళి తెలిపారు. మండల కేంద్రంలో సోమవారం మహాసభల వాల్ పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. మురళి మాట్లాడుతూ.. సీపీఐ ఎంఎల్, పీసీసీ, ప్రజాపంథా, రివల్యూషనరి ఇన్సియేటివ్ పార్టీలు అన్ని విలీనమై సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ పార్టీగా ఏర్పడుతున్నట్లు తెలిపారు. నాయకులు గంట రాజేందర్, మోహన్, రాందాస్, సాయిబాబా, సుమన్, గంగాధర్ ఉన్నారు.

‘దిక్సూచి’ బ్రోచర్ ఆవిష్కరణ



నిజామాబాద్ సిటీ: నగరంలోని ఆర్యవైశ్య గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ కార్యాలయంలో సోమవారం ‘దిక్సూచి’ కార్యక్రమ బ్రోచర్లను ఆవిష్కరించారు. అసోసియేషన్ అధ్యక్షుడు కుకూట్ల నవీన్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ గందె శ్రీనివాస్ మాట్లాడుతూ.. నగరంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో ఈ నెలా 18న అసోసియేషన్ ఆధ్వర్యంలో దిక్సూచి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులకు వారి భవిష్యత్ ప్రణాళికను ఏవిధంగా రూపకల్పన చేసుకోవాలి, లక్ష్యాలను ఏవిధంగా సాధించాలనే అనే అంశంపై వ్యక్తిత్వ నిపుణులు అవగాహన కల్పిస్తారన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు కార్యక్రమానికి సకాలంలో హాజరుకావాలన్నారు. సభ్యులు తాటి పాముల బాలకృష్ణ, చకినం అమర్‌నాథ్, సరఫ్ శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు.

15న సేవాలాల్ జయంతి



నిజామాబాద్‌అర్బన్: నగరంలో ఈనెల 15న లంబాడీ హక్కుల పోరాట సమితి, గిరిజన విద్యార్థి సంఘం, ఆధ్వర్యంలో సేవాలాల్ మహారాజ్ జయంతి నిర్వహించనున్నట్లు సంఘ ప్రతినిధులు తెలిపారు. నగరంలో ఆర్అండ్‌బి గెస్ట్‌హౌజ్‌లో సోమవారం సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ..సేవాలాల్ జయంతి రోజున నగరంలో బైక్ ర్యాలీ నిర్వహిస్తామన్నారు. అలాగే గిరిజన సంస్కృతి ఆధ్వర్యంలో అనేక పోటీలు, బోగ్ బండార్, అన్నదానం నిర్వహిస్తామన్నారు. గిరిజన నాయకులు, నాయక్, కరిబరి, మహిళలు, యువతీయువకులు కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. నాయకులు పరశురామ్, జైత్రమ్ రాథోడ్, గణేష్ నాయక్ ఉన్నారు.

పదోన్నతులు, బదిలీలు చేపట్టాలి



నిజామాబాద్‌అర్బన్: గురుకులాల్లో పనిచేస్తున్న సీనియర్ ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలు చేపట్టాలని, ఆ తర్వాతనే కొత్త వారికి నియామకాలు అందించాలని ఉపాధ్యాయులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు సోమవారం వినాయకనగర్‌లోని గురుకుల కళాశాల ఎదుట నిరసన చేపట్టారు. 317 జీవోను పూర్తిగా అమలు చేయకుండానే కొత్తవారిని నియమించడం సరైందికాదన్నారు. గురుకులాల టీచర్లు తదితరులు ఉన్నారు.

రైతుల సమస్యలు పరిష్కరించండి



సిరికొండ: రైతాంగ సమస్యల పరిష్కారంలో కేంద్ర ప్రభుత్వం విఫలమవుతోందని, వెంటనే సమస్యలను పరిష్కరించాలని అఖిల భారత రైతుకూలీ సంఘం మండలాధ్యక్షుడు నిమ్మల భూమేష్ పేర్కొన్నారు. మండలంలోని గడ్కోల్ గ్రామంలో సోమవారం సంఘ మండల సమావేశం నిర్వహించి, మాట్లాడారు. రైతాంగ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 13న జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు.నర్సాగౌడ్, గంగాధర్, రాములు, సంజీవ్, హుస్సేన్, కృష్ణ ఉన్నారు.

రైతు సదస్సును జయప్రదం చేయాలి

నిజామాబాద్ రూరల్: నగరంలో మంగళవారం నిర్వహించనున్న రైతు సదస్సును జయప్రదం చేయాలని ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు వెల్పూర్ భూమయ్య ఒక ప్రకటనలో తెలిపారు. రైతాంగ సమస్యల పరిష్కారానికి, ఎన్ఎస్ఆర్, ఎన్‌సీఎస్ఎఫ్ చక్కెర కర్మాగారాలు ప్రభుత్వం తిరిగి ప్రారంభించాలనే డిమాండ్‌తో సదస్సు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులు సదస్సుకు హాజరుకావాలని కోరారు.

వైభవంగా మార్కండేయ జయంతి

ధర్పల్లి/ఇందల్వాయి/నిజామాబాద్ సిటీ/మోపాల్/నిజామాబాద్‌నాగారం/డిచ్‌పల్లి: నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో సోమవారం పద్మశాలీ కులస్తుల ఆరాధ్య దైవం భక్త మార్కండేయ జయంతిని వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా అన్ని మండల కేంద్రాలు, గ్రామాల్లోని పద్మశాలీ సంఘ భవనాల్లో, మార్కండేయ మందిరాల్లో మార్కండేయ చిత్రపటం, విగ్రహానికి పద్మశాలీలు ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. అలాగే నగరంలోని పట్టణ పద్మశాలి సంఘం, పద్మశాలి సంఘం వివిధ తర్పల ఆధ్వర్యంలో ప్రత్యే పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సంఘం ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమాల్లో వివిధ మండలాలు, గ్రామాల సంఘ ప్రతినిధులు, పద్మశాలీలు పాల్గొన్నారు.



యానంపల్లి గ్రామంలో పూజలు నిర్వహిస్తున్న పద్మశాలీ కులస్తులు



దుబ్బాక గ్రామంలో..



నిజామాబాద్ నగరంలో..



బోర్గాం(పి) గ్రామంలో..



వినాయక్‌నగర్‌లో..



కోటగల్లిలో..



అన్సాన్‌పల్లిలో..

గ్రామీణ బంద్‌కు మద్దతు



నిజామాబాద్‌అర్బన్: రైతు, కార్మిక, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 16న చేపట్టనున్న దేశ వ్యాప్త సమ్మె, గ్రామీణ బంద్‌కు వామపక్ష విద్యార్థి సంఘాలు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రఘురాం తెలిపారు. నగరంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు, కార్మికులకు, విద్యార్థులకు చేసిందేమీ లేదన్నారు. సమ్మెలో అన్ని రంగాల కార్మికులు పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. నాయకులు నరేందర్, అంజలి, కిరణ్, జ్వాల, నాగరాజు, గణేష్, నవీన్‌కృష్ణ, సృజన్, నవీన్ పాల్గొన్నారు.

సమ్మె పోస్టర్ల ఆవిష్కరణ



నిజామాబాద్‌నాగారం: రైతు, కార్మిక, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 16న చేపట్టనున్న దేశ వ్యాప్త సమ్మె, గ్రామీణ బంద్ పోస్టర్లను సోమవారం నగరంలో ఐఎఫ్‌టీయూ నాయకులు ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. సమ్మె బంద్‌ను ప్రజలు జయప్రదం చేయాలని కోరారు. నాయకులు శివరాజ్, సంతోష్. శ్రీశైలం, నాగేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

‘గృహజ్యోతి’పై అవగాహన



నిజామాబాద్‌నాగారం: నగరంలోని పలు కాలనీల్లో సోమవారం విద్యుత్‌శాఖ అధికారులు ఇంటింటికీ తిరుగుతూ గృహజ్యోతి పథకంపై అవగాహన కల్పించారు. ఏడీఈలు చంద్రశేఖర్, తోట రాజశేఖర్, వీరేశంల ఆధ్వర్యంలో ఆయా సెక్షన్‌ల ఏఈలు, కిందిస్థాయి ఉద్యోగులు పథకాన్ని ప్రజలకు తెలియజేస్తూ, వివరాలు నమోదు చేసుకుంటున్నారు. ఏఈ లు రాంసింగ్, నగేష్, నాగశర్వాణీ ఉన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే భూపతిరెడ్డి జన్మదిన వేడుకలు

ధర్పల్లి/ఇందల్వాయి/మోపాల్/సిరికొండ/జక్రాన్‌పల్లి/డిచ్‌పల్లి: నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని అన్ని మండలాలు, గ్రామాల్లో సోమవారం రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా మండలాలు, గ్రామాల్లో పార్టీ నేతలు కేక్ కట్ చేసి, వేడుకలు నిర్వహించారు. ప్రభుత్వ ఆస్పత్రులు, పాఠశాలల్లో పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. పలుచోట్ల రక్తదాన శిబిరాలు, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అంతకుముందు నియోజకవర్గానికి విచ్చేసిన ఎమ్మెల్యే భూపతిరెడ్డికి ఇందల్వాయి టోల్‌ప్లాజా వద్ద పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే పలు మండలాల్లో పార్టీ నేతలు నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్నారు. డిచ్‌పల్లి మానవత సదన్‌లో చిన్నారుల మధ్య ఎమ్మెల్యే కేక్ కట్ చేసి, వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తన జన్మదిన వేడుకకు పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలిరావడం సంతోషంగా ఉందన్నారు. త్వరలో రానున్న పార్లమెంట్ ఎన్నికల కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలన్నారు. జిల్లా నాయకులు, వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







డిచ్‌పల్లిలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి దంపతులు.. ధర్పల్లిలో విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు.. మోపాల్ కేజీబీవీలో..



సిరికొండ మండల కేంద్రంలో..



గడ్కోల్ గ్రామంలో..



మంచిప్పలో ప్యాడ్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ నేతలు







డిచ్‌పల్లిలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే.. టోల్‌ప్లాజా వద్ద ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతున్న నాయకులు.. శుభాకాంక్షలు తెలుపుతున్న పడకల్ నేతలు

పుకార్లు నమ్మొద్దు..

నిజామాబాద్‌నాగారం: పిల్లలను ఎత్తుకెళ్తున్నది ట్రాన్స్‌జెండర్లని సోషల్ మీడియాలో వస్తున్న పుకార్లు అవాస్తవమని ట్రాన్స్‌జెండర్స్ రక్ష, జరీనా, శ్యామలా అన్నారు. నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఆర్మూర్, రుద్రూర్‌లలో సోషల్ మీడియాలో కొందరు కావాలని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. వాటిని ప్రజలు నమ్మవద్దని కోరారు. తమకు ఎలాంటి ఉపాధి లేక రోడ్లపై భిక్షాటన చేసేవారిమే తప్ప పిల్లలను ఎత్తుకెళ్లే వారిమి కాదన్నారు. హారతి, గంగా, ప్రియా, ప్రజ్ఞా, అలకనంద, ట్రాన్స్‌జెండర్లు పాల్గొన్నారు.



సంక్షిప్తం

కథా రచన పోటీలో ప్రతిభ



నిజామాబాద్ రూరల్: మండలంలోని గుండారం జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు మేఘన, ఇందు జాతీయస్థాయి కథా రచనల పోటీల్లో ప్రత్యేక బహుమతులను గెలుచుకున్నారని హెచ్ఎం అమర్‌నాథ్ తెలిపారు. హైదరాబాద్‌లో జరుగుతున్న బుక్ ఫేయిర్ బాలసాహిత్యసభలో బాలసాహితీవేత్త, మణికొండ వేదకుమార్ ఈ బహుమతులను ప్రకటించారన్నారు. విద్యార్థులను హెచ్ఎం, ఉపాధ్యాయులు సోమవారం అభినందించారు.

ఎంపీడీవోకు సన్మానం



డిచ్‌పల్లి: కామారెడ్డి జిల్లాకు బదిలీపై వెళుతున్న డిచ్‌పల్లి ఎంపీడీవో టీవీఎస్ గోపిబాబుకు సోమవారం ఎంపీపీ గద్దె భూమన్న ఆధ్వర్యంలో సన్మానం చేశారు. ఎంపీవో శ్రీనివాస్‌గౌడ్, సూపరింటెండెంట్ నివేదిత, ఏపీవో సుధాకర్‌రెడ్డి, ఏపీఎం రజిత పాల్గొన్నారు.

డీటీ మునీరుద్దీన్‌కు..



మోపాల్(నిజామాబాద్‌రూరల్): మోపాల్ డిప్యూటీ తహసీల్దార్ మునీరుద్దీన్ ఇటీవల నిర్మల్‌కు బదిలీ అయ్యారు. ఈసందర్భంగా సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో ఆయనకు సిబ్బంది సన్మానం చేసి, ఘనంగా వీడ్కోలు పలికారు. తహసీల్దార్ ఖాజా ఖుద్బుద్దీన్, సర్వేయర్ స్వప్న, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్సీని కలిసిన కాంగ్రెస్ నాయకుడు



ఖలీల్‌వాడి: హైదరాబాద్‌లో సోమవారం ఎమ్మెల్సీ, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్‌ను మైనారిటీ నేత సయ్యద్‌కైసర్ మర్యాదపూర్వకంగా కలిశారు. మైనారిటీలకు రాష్ట్ర బడ్జెట్‌లో ప్రభుత్వం ప్రాధాన్యం కల్పించారని, మైనారిటీ విద్యార్థులకు మరిన్ని నిధులు కేటాయించాలని ఆయన ఎమ్మెల్సీకి వినతిపత్రం అందజేశారు. సమస్యను ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క దృష్టికి ఎమ్మెల్సీ తీసుకువెళ్లి పరిష్కరించినట్లు ఆయన తెలిపారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సుభాష్‌నగర్: నగర పాలక సంస్థలో పని చేస్తున్న కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధానకార్యదర్శి ఓమయ్య డిమాండ్‌చేశారు. ఈ మేరకు సోమవారం కలెక్టరేట్ ఎదుట మున్సిపల్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం వారు ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఓమయ్య మాట్లాడుతూ.. కార్పొరేషన్‌లో పని చేస్తున్న కార్మికులకు బకాయిలో ఉన్న పీఆర్సీ, డీఏ ఏరియర్స్ డబ్బులు చెల్లించాలని, రిటైర్డ్ కార్మికులకు రావాల్సిన గ్రాడ్యూటీ, రిటైర్మెంట్ బెనిఫిట్స్ త్వరగా ఇవ్వాలని కోరారు. సమస్య పరిష్కారానికి అధికారులు సానుకూలంగా స్పందించారని తెలిపారు. కార్యక్రమంలోయూనియన్ ప్రధాన కార్యదర్శి నర్సింగరావు, నాయకులు నర్సమ్మ, చిన్నుబాయి, రాజేందర్, భిక్షపతి, సాయిలు, గంగారాం, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

మోపాల్(నిజామాబాద్‌రూరల్): రాష్ట్రంలోని రైతుల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ముప్ప గంగారెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం మండలకేంద్రంలో మాజీ సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలోనే కృష్ణా జలాలను ఆంధ్రకు తరలించారని, ఇప్పుడు ఏం మొహం పెట్టుకుని కేసీఆర్ నల్గొండలో రైతులతో సమావేశం ఏర్పాటు చేశారని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ మాత్రమే రైతులకు అండగా ఉందని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లోనూ బీఆర్ఎస్‌కు ప్రజలు గుణపాఠం చెప్తారని పేర్కొన్నారు. నాయకులు శేఖర్ గౌడ్, భాస్కర్‌రెడ్డి, యాదగిరి, సాయిరెడ్డి, లక్ష్మీనర్సయ్య, సతీష్‌రెడ్డి, రవినాయక్, రఘు, సుభాష్, అనిల్‌రెడ్డి, అంబదాస్‌రావు ఉన్నారు.



మోపాల్‌లో మాజీ సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఆధ్యాత్మికం..

కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు



డిచ్‌పల్లి: మండలంలోని బర్దీపూర్ గ్రామంలోగల హరిహర క్షేత్ర ఆలయంలో సోమవారం బ్రహ్మోత్సవ వేడుకలు వైభవంగా కొనసాగాయి. ఉత్సవాల్లో భాగంగా అర్చకులు రాహుల్ శర్మ, రాజశేఖరశర్మ నేతృత్వంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీహరిహరులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ, గ్రామాభివృద్ధి కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి ఆలయ వార్షికోత్సవం ప్రారంభం



జక్రాన్‌పల్లి: మండలంలోని పడకల్‌లోగల శ్రీ భూనీశా సమేత బంగారు లక్ష్మీవేంకటేశ్వర ఆలయం ద్వితీయ వార్షికోత్సవాలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈసందర్భంగా ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు, హోమాలు, జలాభిషేకం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామాభివృద్ధి కమిటీ, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.



విద్యార్థులకు వివిధ పోటీలు

నిజామాబాద్‌అర్బన్: ప్రభుత్వ ఇంటిగ్రేటెడ్ హాస్టల్ సముదాయంలో సోమవారం జిల్లా స్థాయి జాతీయ సైన్స్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఇటీవల నిర్వహించిన మండలస్థాయి పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు జిల్లాస్థాయిలో పోటీలు నిర్వహించారు. డ్రాయింగ్, పోయెట్రీ, సింగింగ్, ఉపన్యాసం అంశాలలో విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో మొదటి రెండవ, మూడవ బహుమతి పొందిన విద్యార్థులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. కన్వీనర్ గంగకిషన్, ఎంఈవో రామారావు, హెచ్ఎం వాసుదేవరావు, ఆర్‌వీఎన్ గౌడ్, లక్ష్మీనాథం, గోవర్ధన్, రమేష్ ముద్దుకృష్ణ, లక్ష్మణ్, దశరథ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	64,200	వెండి (కిలో)	75,200
22 క్యారెట్స్	59,200		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	180
		లైవ్	160
స్కిన్‌లెస్	220	మటన్	800

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	8	16	గాజరుగడ్డ	45	60
బెండకాయ	40	80	పచ్చిమిర్చి	40	70
బీరకాయ	40	60	దోసకాయ	20	40
దొండకాయ	30	50	ఆలుగడ్డ	16	30
బీర్నీసుకాయ	30	60	గోబిగడ్డ	20	40
కాకరకాయ	60	80	గోబిపువ్వు	20	40
వంకాయ	10	20	బీట్‌రూట్	20	40
పాలకూర	20	40	కరివేపాకు	50	70
మెంతికూర	20	40	చామగడ్డ	60	80
కొత్తిమీర	15	30	గోరుచిక్కుడు	60	80
పుదీనా	25	50	చిక్కుడుకాయ	50	60
క్యాప్సికం	50	80			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	ఈగల్ (తెలుగు) - 10.30, 1.30, 4.30, 7.30, 10.30
స్క్రీన్-2	యాత్ర-2 (తెలుగు) - 1.30, 10.35 అంబాజీపేట మ్యారేజీ బ్యాండ్ (తెలుగు) 4.35, లాల్ సలామ్ (తెలుగు) 7.35
స్క్రీన్-3	ట్రూ లవర్ (తెలుగు) - 10.40, 1.35, 4.25, 10.30 హనుమాన్ (తెలుగు) - 7.25

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	లాల్ సలామ్ (తెలుగు) - 12.00, 3.15, 9.45 హనుమాన్ (తెలుగు) - 6.30
స్క్రీన్-2	ఈగల్ (తెలుగు) - 12.20, 7.00 హనుమాన్ (హిందీ) - 3.40 ట్రూ లవర్ (తెలుగు) - 10.20
స్క్రీన్-3	తేరి బాతోమే (హిందీ) - 10.15 ట్రూ లవర్ (తెలుగు) - 4.20 యాత్ర-2 (తెలుగు) 1.25, 7.25, 10.20
స్క్రీన్-4	కెమెరామెన్ (తెలుగు) - 12.25, 6.45 తేరి బాతోమే (హిందీ) - 3.40, 6.50, 10.00
దేవి	హనుమాన్ (తెలుగు)
నటరాజ్	కిస్మత్ (తెలుగు)
లలితామహల్	ఈగల్ (తెలుగు)
విజయ్	లాల్ సలామ్ (తెలుగు)- 11.15, 6.15 యాత్ర-2 (తెలుగు) - 2.15, 9.15